సాయినగర్‌లో లోపించిన పారిశుధ్యం

- పట్టించుకోని అధికారులు

కాలనీలో నిల్వ ఉన్న మురుగు నీరు

అచ్చంపేట రూరల్, జూలై 14 : పట్టణంలోని 2వ వార్డు సాయినగర్ కాలనీలో పారిశుధ్యంలో పించిందని ప్రజలు వాపోతున్నారు. నడి రోడ్డుపై మురుగు పారుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇండ్ల మధ్య మురుగు చేరి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సాయిరాం థియేటర్ ముందు నుంచి మల్లమ్మకుంట వరకు నిత్యం ప్రధాన రహదారిపై మురుగు పారుతుందన్నారు. అధికారులు, కౌన్సిలర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

తాడూరు, జూలై 14 : మండల కేంద్రం నుంచి గగ్గలపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అవసరాల కోసం రైతులు డీడీలు కట్టగా ఆ శాఖ అధికారులు రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి దాని చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకుండా వదిలేశారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ సౌకర్యం లేక పోవడంతో పశువులు పశు గ్రాసం మేయడానికి వెళ్లి మృత్యువాత పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

తాడూరులో వర్షం

నిలిచిన వర్షపు నీరు

తాడూరు, జూలై 14 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ వర్షానికి గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వేసిన పంటలు ఎండిపోతాయేమోనని ఆందోళనతో ఉన్న రైతులు ఆదివారం కురిసిన వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు.

'నేడు సచివాలయం ముట్టడి'

అచ్చంపేట, జూలై 14 : రాష్ట్రంలో నిరుద్యోగులకు మద్దతుగా సోమవారం చేపట్టిన చలో సచివాలయం ముట్టడికి నిరుద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ విద్యార్థి యువజన రాష్ట్ర నాయకుడు కుంభం ప్రవీణ్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అవలంభిస్తున్న విధానాలు, గ్రూప్-2 పోస్టులు పెంచాలని, డీఎస్సీ వాయిదా వేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని తదితర డిమాండ్ల సాధనకు సచివాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, జూలై 14 : మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ కేసీ ప్రమీల ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో రైతులు, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులతో వెంటనే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మండలంలో అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె కోరారు.

నిధులు మంజూరు చేయాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మాజీ సర్పంచ్ రాములు

కల్వకుర్తి రూరల్, జూలై 14 : కల్వకుర్తి మండలం జిల్లెల మాజీ సర్పంచ్ రాములు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం రూ.5లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అడిగిన వెంటనే ఎమ్మెల్యే కశిరెడ్డి రూ.5లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

గెలుపొందిన కప్‌తో వైష్ణవి

నాగర్‌కర్నూల్, జూలై 14 : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ సబ్ జూనియర్స్ బాలికల టోర్నమెంట్ ఫైనల్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీఎన్ఆర్ పాఠశాల విద్యార్థిని జీ.వైష్ణవి ప్రతిభ కనబర్చింది. కల్వకుర్తి పట్టణంలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఈనెల 12, 13, 14 తేదీల్లో స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. ఫైనల్‌లో నిజామాబాద్ జట్టుపై ఉమ్మడి పాలమూరు జిల్లా జట్టు గెలిచి కప్ సాధించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున సీఎన్ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జీ.వైష్ణవి పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జట్టు గెలుపునకు కృషి చేసినందుకు పాఠశాల ఫౌండర్ భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ నర్సింహామూర్తి, యాజమాన్యం ఫసియొద్దీన్, వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, పీఈటీ లు, నరేశ్, ఆనంద్, సత్యనారాయణలు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.

జానపద కళాకారుల జిల్లా కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్, జూలై 14 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా పీకే గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి, గౌరవాధ్యక్షుడిగా రాంచందర్, కోశాధికారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాములు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, శ్రావణ్, లక్ష్మి, జగన్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేశ్, పరశురాములు, శ్రీను, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా చిత్తరంజన్, హుస్సేన్, నర్సింహ, శైలజ, ప్రచార కార్యదర్శులుగా డప్పు శ్రీకాంత్, రాము, పర్వతాలు, జయమ్మ, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా సౌభాగ్య, సుల్తాన్, వల్లమ్మ, యాదమ్మ, రామస్వామి, పూజ, లక్ష్మి, శంకర్, సైదులు, శివాని, యాదగిరి, హేమలక్ష్మి, హుస్సేన్, వీరేశ్, సలహాదారులుగా మురళీధర్‌రావు, పద్మాలయ ఆచార్య, వెంకటేశ్, సత్యం, విజయగౌడ్, మల్లేశ్‌ను ఎన్నుకున్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.210 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... **Disputant**
And
P. Shailaja and others ...**Opponents**
4) B. Shankar S/o B. Jyotjya, Aged: 52 years, Occ: Mandal Education Officer (M.E.O), O/o Mandal Parishad at Vangoor (V&M), Nagarkurnool (D), R/o H.No.12-51/D10/D1, Kalyannagar(V), Kalwakurthy (M), Nagarkurnool (D) ...**Opponent**
Claim for Recovery of Rs.14,48,232/- (Rupees Fourteen Lakhs Fourty Eight Thousand and Two Hundred Thirty Two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొనసాగుతున్న ఉత్సవాలు


కోడేరులో పీర్లను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కోడేరు, జూలై 14 : ఏటా నిర్వహించే పీర్ల పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కోడేరులో గురువారం పీర్లచావిడి వద్ద పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో కుల మతాలకు అతీతంగా తెలంగాణలో పీర్ల పండుగను నిర్వహిస్తారన్నారు. పీర్లను దర్శించుకొని ప్రత్యేక పూజల చేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మొదటగా కోడేరులో జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి ఇంటికి వెళ్లి నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ముత్తిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు శరత్‌రెడ్డి మాతృమూర్తి సంవత్సరికం కార్యక్రమం సందర్భంగా మృతురాలు కిష్టమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, నాయకులు వెంకటస్వామి, వెంకటస్వామి, శివారెడ్డి, శ్రీశైలం, రాజు, ఆదిశ్రీను, దర్గయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, జూలై 14 : కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట, మార్చాల, గుండూరు, లింగసానిపల్లి, ముకురాల, ఎల్లికల్ గ్రామాల్లో పీర్ల పండుగ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లోని పీర్ల చావిడిల వద్ద నిర్వాహకులు పీర్లను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పీర్లకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు.

వంగూరు మండలంలో..

వంగూరు, జూలై 14 : కులమతాలకు అతీతంగా జరుపుకోనే మొహర్రం వేడుకల కోసం గ్రామాలు సిద్ధమవుతున్నాయి. వంగూరు మండల కేంద్రంతోపాటు పోతారెడ్డిపల్లి, రంగాపూర్, జాజాల, ఉల్పర, మిట్టసదగోడు, డిండి చింతపల్లి, పొల్కంపల్లి, ఉమ్మాపూర్, నిజాంబాద్, ఉప్పల్‌పహాడ్, గాజరతిప్పారెడ్డిపల్లి, సర్వారెడ్డిపల్లితో పాటు పలు గ్రామాల్లో మొహర్రం ఉత్సవాలను ముజావర్లు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నెల 17వ తేదీన మొహర్రం వేడుకలకు గ్రామాలు సిద్ధమయ్యాయి.

కల్వకుర్తిరూరల్ : మార్చాలలో కొలువుదీరిన పీర్లు

వంగూరు : నిజాంబాద్ గ్రామ చావిడీలోని పీర్లు

'దళిత అస్తిత్వం చరిత్ర పునర్మూల్యాంకనంతోనే సాధ్యం'

దళిత చరిత్ర-సంస్కృతి సాహిత్యం, పునర్మూల్యాంకనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సభ్యులు

నాగర్‌కర్నూల్, జూలై 14: చరిత్రని, సంస్కృతిని, సాహిత్యాన్ని పునర్మూల్యాంకనం చేయడం ద్వారానే పూడ్చుకోవాల్సిన ఖాళీల పూరింపు జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. దళిత చరిత్ర, దాని పునర్మూల్యాంకనకు నూతన ప్రతిపాదనలు, సూత్రాలు చేయాలన్నారు. సిలబస్‌లో కూడా దళిత రచనలు, రచయితలను పెట్టాలని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గుడిపల్లి నిరంజన్ అధ్యక్షతన జరుగుతున్న 'దళిత చరిత్ర-సంస్కృతి సాహిత్యం-పునర్మూల్యాంకనం-ఖాళీల పూరింపు'పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు పూర్వశాఖాధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రారంభించి కీలకోపన్యాసం చేశారు. చరిత్ర నిర్మాణం రెండు రకాలుగా ఉంటుందని, పాలకులు రాసే చరిత్ర, ప్రజలు రాసే చరిత్రలుగా వాటిని చెప్పుకోవచ్చునని, ఈ రెండింటిలోనూ దళితుల, పీడితుల బాధలు గాథలు చరిత్రలో నమోదు కాలేదని, ఒక వేళ అనివార్యమైన పరిస్థితుల్లో వారి గురించి ప్రస్తావించాల్సిన వచ్చినా, అది వక్రీకరణకు గురాకవడం సర్వసాధారణమైందని వివరించారు. దళితుల పేరుతో రాస్తున్న చరిత్రలో ఉప కులాల చరిత్ర విస్మరణకు గురవుతుందని, ఆ కులాల సాహిత్యాన్ని క్షేత్రస్థాయిలో సేకరించాలని సూచించారు. డాక్టర్ ఎంఏ మాలిక్ ఉద్యమాన్ని కొనసాగించడం ద్వారానే దళితులు ఆశించే సామాజిక మార్పు సాధ్యమవుతుందని, రచనలతోపాటు ఏక్టీవిజమ్ అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో కొమ్ము రజిత, స్కైబాబా, సామిడి జగన్‌రెడ్డి, మామిడి నారాయణ, డప్పోళ్ల రమేశ్, డాక్టర్ గాదె వెంకటేశ్, డాక్టర్ అశోక్ మోరే తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు

- వ్యక్తి దుర్మరణం

తిమ్మాజిపేట, జూలై 14 : తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం అర్ధరాత్రి కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు గోపాల్‌పేట మండలం లక్ష్మీతండాకు చెందిన సంతోష్(30) హైదరాబాద్‌లో కారు నడుపుతూ జీవిస్తున్నాడు. స్వగ్రామంలో బోనాల పండుగ ఉండడంతో శనివారం రాత్రి భార్య శారదతో కలిసి గ్రామానికి కారులో బయలుదేరాడు. రాత్రి 12:30కి తిమ్మాజిపేట వద్దకు రాగానే కారు అదుపుతప్పడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టుకుంది.

ఈ ఘటనలో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి వెల్లడించారు.

పాలెంలో చోరీ

బిజినేపల్లి, జూలై 14 : తాళం వేసి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం మండలంలోని పాలెంలో చోటుచేసుకున్నది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపిన కథనం మేరకు ప్రహ్లాద్ అనే ఉపాధ్యాయుడు తన ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా గద్వాలకు ఇంటికి తాళం వేసి వెళ్లగా శనివారం రాత్రి వచ్చి చూడగా తాళం విరగ్గొట్టి బీరువాలో ఉన్న 2తులాల బంగారం, 30తులాల వెండి, 50వేల నగదు దొంగిలించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

పంచలోహ విగ్రహం అపరహరుడు అరెస్టు

నాగర్‌కర్నూల్, జూలై 14 : తెలకపల్లి మండలం చిన్నముద్దునూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న పంచలోహ విగ్రహాన్ని దొంగిలించిన తెలకపల్లికి చెందిన మాయని శ్రీనివాసులును పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 12వ తేదీన ఆలయంలోని బీరువాలో ఉన్న పంచలోహ విగ్రహాన్ని శ్రీనివాసులు అపహరించి ఇంట్లో పెట్టుకున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

పెంట్లవెల్లి, జూలై 14 : పాలమూరు రంగారెడ్డి, కేఎల్ఐ ప్రాజెక్టులో చెంచుల నుంచి భూములను గుంజుకున్న అధికారులపై చర్యలు తీసుకోని ఆదివాసులకు పరిహారం అందించాలని సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండలం ఎల్లూరు చెంచు గూడెంలో ఆదివాసి చెంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్ఐ ప్రాజెక్టులో ఏడు ఎకరాలు, పాలమూరు ప్రాజెక్టులో 10 ఎకరాల భూమిని చెంచులను అధికారులు దౌర్జన్యం చేసి భూములను లాకోవడం ధారుణమన్నారు. అనంతరం చెంచుగూడెంలో పలు వీధులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సలీం, నిమ్మల శివ, లింగస్వామి, కృష్ణయ్య, మౌనిక, కళావతి, ఈరమ్మ, వెంకటయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, జూలై 14 : మండలంలోని చెదురుపల్లికి చెందిన నిరంజన్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి తాజా మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ఉప్పల ట్రస్ట్ సహకారంతో రూ.3వేలు నగదును గ్రామానికి చెందిన చం ద్రశేఖర్ ద్వారా మృతుడి కుమారుడికి అందజేశాడు. అదేవిధంగా గ్రామస్తులు దాదాపు రూ.20వేలు పోగుచేసి బాధిత కుటుంబానికి అసరాగా నిలిచారు.

వీల్‌చైర్ అందజేత

చారకొండ, జూలై 14: మండలంలోని అగ్రహారంతండాకు చెందిన దివ్యాంగుడు కుమార్ నాయక్‌కు సత్యహరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆసంస్థ చైర్మన్ జూపల్లి రాములుయాదవ్ అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు రవినాయక్, మాజీ ఉపసర్పంచ్ రూప్‌సింగ్‌నాయక్, నాయకులు బాల్‌రాంనాయక్, మల్లేశ్, రాజేశ్, ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణంలో పాల్గొన్న నాయకులు

వెల్దండ, జూలై 14 : మండల కేంద్రంలోని బుధార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో పూరి లక్ష్మీప్రకాశ్, చిన్న బాలరాజు ఆధ్వర్యంలో శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వారు పట్టువస్త్రలు అందజేసి కల్యాణం జరిపించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలించారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర విద్యాకమిటీ చైర్మన్ శ్యాంసుందర్, జిల్లా అధ్యక్షుడు బచ్చురామకృష్ణ, పూరి రమేశ్, రాజు, బాలస్వామి పాల్గొన్నారు.

విష జ్వరాల బారిన చెంచులు

- పట్టించుకోని వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి, జూలై 14: మండలంలోని తిర్నాంపల్లిలో చెంచు కుటుంబాలు విష జ్వరాలతో బాధపడుతున్నా వైద్య సిబ్బంది పట్టించుకోవడంలేదని గిరిజన సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి దశరథంనాయక్ అన్నారు. ఆదివారం ఆయన గ్రామాన్ని సందర్శించి విషజ్వరాలతో బాధపడుతున్న చెంచు కుటుంబాలను పరామర్శించారు. గ్రామంలో సమస్యల గురించి ప్రజలు ఫోన్ ద్వారా తెలియజేసేందుకు ప్రయత్నం చేసినా ఫోన్ ఎత్తడం లేదని తెలిపారు. చెంచు కుటుంబాలు అనారోగ్యానికి గురైనా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా వైద్య ఉన్నతాధికారులు స్పందించి రోగాలబారిన పడిన ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.

గుప్తనిధుల తవ్వకాలపై విచారణ చేయాలి

అచ్చంపేట టౌన్, జూలై 14 : మన్ననూర్ సమీపంలో ప్రతాప రుద్రుడి కోటకు వెళ్లే మార్గంలో తలుపుల కురువ కమాన్ కింద గుప్త నిధుల కోసం వారం రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేశారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. ఆదివారం ప్రతాపరుద్రుడి కోట కమాన్ వద్ద జరిగిన తవ్వకాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నల్లమలలో పర్యాటకులు వాటర్ బాటిల్ తీసుకొని వెళ్తే రూ.2వేలు ఫైన్ వేస్తున్న ఫారెస్ట్ అధికారులు చెక్‌పోస్ట్‌కు కూతవేటు దూరంలో తలుపుల కురువ కమాన్ వద్ద వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు జరిపి వారం గడుస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సమగ్ర విచారణ చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ అమ్రాబాద్ మండలాధ్యక్షులు రాజు, శంకర్‌గౌడ్, శ్రీనివాస్, ప్రసాద్, అనిల్, శాంతి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్థల పరిశీలన

వెల్దండ, జూలై 14 : ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు కోసం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఏవీఆర్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను వేదికగా ఎంచుకొని ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. కంటి పరీక్షల నిర్వహించే స్థలం, ఆపరేషన్‌ల కోసం ప్రత్యేక వేదిక, భోజనాలకు హాల్‌ను పరిశీలించారు. దాదాపు 3వేల మందికి కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రమేశ్‌నాయక్, మల్లయ్య, శివ ఉన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

పెద్దకొత్తపల్లి, జూలై 14: మండల కేంద్రం సమీపంలో పోలీసులు ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. నాయినోనిపల్లి మైసమ్మ జాతరకు వెళ్లి సందర్శించుకొని తిరుగు ప్రయాణంలో వెళ్తున్న వాహనాలను పోలీసులు తనిఖీలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కల్వకుర్తి రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నాగర్‌కర్నూల్ : సమ్మేళనం ద్వారా కలిసిన పూర్వ విద్యార్థులు

నాగర్‌కర్నూల్, జూలై 14 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యానిలయంలో 1995-96 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 40మంది విద్యార్థులు టీచర్లతో కలిసి ఈ కార్యక్రమాన్నినిర్వహించి గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జూలై 14 : కల్వకుర్తి పట్టణంలోని ఎంబీఎస్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఆదర్శ విద్యాలయం 1993-94 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను వారు శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందించారు. విద్యార్థులు ఉన్నతంగా ఉండడంతో వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు వీరమల్ల ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసించిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794